జగన్‌ను సీఎం చేసుకుందాం

- సమన్వయకర్త వీరాంజనేయులు, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి.



గార్లదిన్నె: సిద్ధం సభ పోస్టర్లు విడుదల చేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు, ఆలూరు సాంబశివారెడ్డి



తరిమెలలో పర్యటిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు

శింగనమల: ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని సమన్వయకర్త వీరాంజనేయులు అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్తగా ఎంపికైన తరువాత సోమవారం మండలంలోని లోలూరు, ఆకులేడు, మదిరేపల్లి, రఘునాథపురం, గురుగుంట్ల, నాగులగుడ్డం, తండా, ఇరువెందల, నాయనవారిపల్లి, రాచేపల్లి, నిదనవాడ, తరిమెల, కల్లుమడి, గుమ్మేపల్లి గ్రామాల్లో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త వీరాంజనేయులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలను ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి, గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందేలా చేశారన్నారు. అనంతపురంలో నిర్వహించే సిద్ధం బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి ప్రజలు, నాయకులు తరలిరావాలని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, ఎంపీటీసీ మొరార్జీ, ఆకులేడు రామచంద్రారెడ్డి, మల్లెల వడ్డె రామాంజనేయులు, మదిరేపల్లి రవీంద్రారెడ్డి, సర్పంచ్ వెంకట్రాముడు, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్‌పర్సన్ మూడ్ గీత, మహిళ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లలిత కళ్యాణి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎస్‌వి నారాయణ, ఇరువెందల గంగన్న, నాయనవారిపల్లి రంగస్వామి, ఎస్సీ నారాయణరెడ్డి, ఎంపీటీసీలు సునీత, రమేష్, గోవర్ధన్ రెడ్డి, బాలిరెడ్డి, కల్లుమడి కొండయ్య, ఎంపీటీసీ నల్లప్ప, నాయకులు రఘనాథపురం అంజన్‌రెడ్డి, లోకనాథ రెడ్డి, ఇరువెందల కోనారెడ్డి, బాలిరెడ్డి, ఎల్లారి గోకుల్‌రెడ్డి, రవికుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'సిద్ధం' సభ విజయవంతం చేయండి

గార్లదిన్నె: ఈనెల 11న అనంతపురములో జరగనున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త వీరాంజనేయులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురములో నిర్వహిస్తున్న సిద్ధం సభకు మనమంతా సన్నద్ధం కావాలన్నారు. దెబ్బకు తోడేళ్ల గుంపు తోకలు ముడిచి పారిపోవాలన్నారు. గార్లదిన్నెతో పాటు నియోజకవర్గం మొత్తం పర్యటిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం మర్తాడు, కోటంక, బూదేడు, క్రిష్ణాపురం, సంజీవపురం, యర్రగుంట్ల, ముకుందాపురం, పెనకచెర్ల డ్యాం, పెనకచెర్ల, పి.కొత్తపల్లి, కొప్పలకొండ, కమలాపురం, తండా, ముంటిమడుగు, ఎం.కొత్తూరు, ఎ.కొత్తపల్లి, రామ్‌దాస్ పేటలో పర్యటిస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం సిద్ధం పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రదీప్ రెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సుబ్బిరెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, ఎంపీటీసీ రామచంద్ర, సొసైటీ డైరెక్టర్లు వెంకటశివారెడ్డి, ఈశ్వరయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గార్లదిన్నె: మండల కేంద్రంలో సోమవారం సమన్వయకర్త వీరాంజనేయులు పరిచయవేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. సామాజిక సమీకరణాల్లో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శింగనమల నియోజకవర్గ సమన్వయకర్తగా వీరాంజనేయులను ఎంపిక చేశారన్నారు. మండలంలోని నాయ కులు, కార్యకర్తలు వీరాంజనేయులను ఆశీర్వదించాలన్నారు. అనంతరం సమన్వయకర్త వీరాంజనేయులు మాట్లాడుతూ.. ఆలూరు సాంబశివారెడ్డి, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుల సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

క్లుప్తంగా

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



క్రీడాకారులను అభినందిస్తున్న ఏసీ లావణ్య

గుంతకల్లుటౌన్: ఈనెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకూ ఆడుదాం ఆంధ్రా రాష్ట్రస్థాయి పోటీలు విశాఖపట్నంలో జరగనున్నాయి. రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు గుంతకల్లుకు చెందిన క్రీడాకారులు ఎంపికైనట్లు టీమ్ మేనేజర్లు వేణుగోపాల్, తబిత తెలిపారు. బాడ్మింటన్‌లో పురుషుల జట్టుకు పాల్ ప్రణీత్, సాయి అభిషేక్, మహిళా జట్టుకు శ్వేత, తన్మయి ఎంపికైనట్లు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్లు రామలింగప్ప, రామాంజనేయులు అభినందించారు.

'ఓటు అడిగే హక్కు టీడీపీకి లేదు'



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

గుంతకల్లు: తెలంగాణ ప్రయోజనాల కోసం పని చేసే టీడీపీకి ఏపీలో ఓటు అడిగే హక్కు లేదని వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన గుంతకల్లులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు తన హయాంలో ఏ ఒక్క ప్రాజెక్టు కట్టకపోగా ప్రాజెక్టులు ఆపమని తన కోవర్టులు ద్వారా కోర్టులకు వెళ్లి అడ్డుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి, బాబు అనుచరుడు రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఏకంగా ఏపీకి నీరు ఇవ్వమని చెబుతున్నారన్నారు. చంద్రబాబు అప్పుడే అడ్డుకుని ఉంటే ఏపీకి ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కార్యక్రమంలో ఐటీ విభాగం నాయకులు నక్కానరప్ప, జ్ఞానేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గుండెపోటుతో రైల్వే ఉద్యోగి మృతి



కే.మహమ్మద్ గౌస్ (ఫైల్)

గుంతకల్లు: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజన్ సహాయ కార్యదర్శి కే.మహమ్మద్ గౌస్ గుండెపోటుతో మృతి చెందినట్లు యూనియన్ వర్గాలు తెలిపాయి. గుంతకల్లు డీజిల్ షెడ్‌లో జూనియర్ ఇంజినీర్‌గా పని చేస్తున్న గౌస్ గత శుక్రవారం విధి నిర్వహణలో కళ్లు తిరిగి ఒక్కసారిగా పడిపోయాడు. వెంటనే తోటి ఉద్యోగులు రైల్వే ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం కర్నూలులోని ఓ ఆస్పత్రికి తరలించారు. అయితే సోమవారం మధ్యాహ్నం గౌస్ గుండెపోటుకు గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మజ్దూర్ యూనియన్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

ముస్లిం, మైనార్టీలకు కృతజ్ఞతలు

గుంతకల్లుటౌన్: ముస్లిం, మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలివచ్చిన అందరికీ దూదేకుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ హొన్నూర్‌వలి, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం మాజీ అధ్యక్షుడు జమీల్, కో–ఆప్షన్ సభ్యుడు ఫ్లయింగ్ మాబు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి 80 మంది ఇమామ్, మౌజన్‌లకు ఇంటి స్థలాలతో పాటు దోనిముక్కల రోడ్డులో ముస్లింల శ్మశానవాటికకు ప్రభుత్వ స్థలం కేటాయిస్తామని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. సమావేశంలో కౌన్సిలర్ చాంద్‌బాషా, నాయకులు నూర్‌నిజామి, ఆర్‌డీజీ బాషా, ఖలీల్, చాంద్‌పీరా, నూర్, షాబుద్దీన్, జిలాన్, జబీర్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

సత్వర సేవలందించండి



మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ మల్లేష్ ప్రసాద్

పుట్లూరు: గ్రామ సచివాలయాల ఉద్యోగులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఇన్‌చార్జ్ తహసీల్దార్ మల్లేష్ ప్రసాద్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బి.రాఘవరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ తహసీల్దార్ మాట్లాడుతూ.. సచివాలయాలకు వచ్చే ప్రజలకు సచివాలయ ఉద్యోగులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఉద్యోగులు సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం పలుశాఖల అధికారులు ప్రభుత్వం చేయపడుతున్న కార్యక్రమాల గురించి సభ్యులకు వివరించారు. సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎంఈఓ శ్రీదేవి, ఈఓఆర్డీ ఆనంద్ ప్రసాద్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

గుత్తి రూరల్: మండలంలోని కరిడికొండ, ఊబిచెర్ల, కొత్తపేట, ఎంగిలిబండ, జక్కలచెరువు, ఇసురాళ్లపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీఓ ఢిల్లేశ్వరి సోమవారం తనిఖీ చేశారు. చిన్నారుల హాజరు శాతం, రికార్డులను పరిశీలించారు. చిన్నారులు కేంద్రాలకు వచ్చేలా చూడాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచి ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందేలా చూడాలని ఆదేశించారు. కేంద్రాలు రోజూ సరైన సమయానికి తెరవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది శారద, రామాంజనమ్మ పాల్గొన్నారు.

శ్రీహరికోటను సందర్శించిన ఎస్‌ఆర్‌ఐటీ విద్యార్థులు



పారిశ్రామిక పర్యటనకు వెళ్లిన విద్యార్థులు

బుక్కరాయసముద్రం: రోటరీపురంలో ఉన్న ఎస్‌ఆర్ ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలోని ఈఈఈ విభాగానికి చెందిన విద్యార్థులు శ్రీహరికోటలోని సతీస్‌ధావన్ స్పేస్ సెంటర్‌ను (ఎస్‌డీఎస్‌సీ) సందర్శించారు. షార్‌లోని పరిశోధనలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ తెలిపారు. భారతదేశ అంతరిక్ష పరిశోధన సామర్థ్యాలు, రాకెట్ ప్రయోగాలపై వివరించినట్లు పేర్కొన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఈ పారిశ్రామిక పర్యటన ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, టీపీఓ డాక్టర్ రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి



బొమ్మలాటపల్లిలో సచివాలయాన్ని ప్రారంభించిన ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

బుక్కరాయసముద్రం: ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చెన్నంపల్లి సమీపంలోని నీలారెడ్డిపల్లి వద్ద నిర్మించిన ఉప విద్యుత్ సబ్‌స్టేషన్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలూరి సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం రూ.2.60 కోట్లు మంజూరు చేసిందన్నారు. రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించే దిశగా సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టామన్నారు. ఈ సబ్‌స్టేషన్ క్రింద చెన్నంపల్లి, నీలారెడ్డిపల్లి, వెంకటాపురం, కొర్రపాడు గ్రామాల పరిధిలో 1,350 సర్వీసులు, 2150 గృహ విద్యుత్ సర్వీసులు ఉన్నాయన్నారు. గతంలో లో ఓల్టేజీ సమస్య ఉందని ఆయా గ్రామాల రైతులు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. దీంతో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, ట్రాన్స్‌కో ఎస్‌ఈ సురేంద్ర, ఈఈ రమేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు కొర్రపాడు భాస్కర్‌రెడ్డి, రాధా మనోహర్ రెడ్డి, ట్రాన్స్‌కో డీఈ రఘు, ట్రాన్స్‌కో ఏఈ ప్రతాప్‌కుమార్, నాయకులు రమేష్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, వైస్ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, చికెన్ నారాయణ స్వామి, ఎస్టీ సెల్ సాకే లక్ష్మీనారాయణ, నాగరాజు, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకే, వైఎస్సార్ విలేజ్‌హెల్త్ క్లినిక్ ప్రారంభం

బుక్కరాయసముద్రం: మండల పరిధిలోని బొమ్మలాటపల్లిలో నూతనంగా నిర్మించిన సచివాలయం, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను సోమవారం సర్పంచ్ సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన ఏపీ ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలూరి సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆర్బీకేల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శోభారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, ఈఓఆర్డీ దామోదరమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, ఎంపీటీసీ శివారెడ్డి, ఎస్టీ సెల్ సాకే లక్ష్మి నారాయణ, చికెన్ నారాయణస్వామి, శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి, రంగనాయకులు, చిన్నపరెడ్డి, నాగేంద్ర, చెదుల్ల సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, కొర్రపాడు ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, రామ్మోహన్, గొల్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల సంక్షేమం

తాడిపత్రిటౌన్: జగనన్నతోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే తనయుడు యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కాలనీలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన మోసాలను కాలనీ వాసులకు వివరించారు. జన్మభూమి కమిటీల ద్వారా చంద్రబాబు ప్రభుత్వం చేసిన దోపిడీని తెలిపారు. అయితే జగనన్న పారదర్శకంగా పథకాలు అందజేస్తున్నారని పేర్కొనానరు. మరోసారి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, కాలనీ ఇన్‌చార్జ్ ప్రదీప్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ బాబా, అశ్వత్తనాయుడు, ప్రభాకర్‌రెడ్డి, సుధీర్ రెడ్డి, అజ్జుబాషా, భరత్, మోహన్‌నాయుడు, సుదర్శన్ రెడ్డి, ఆనంద్, ఓబులేసు, గంగాధర్, మధార్, శేఖర్, ప్రభాకర్‌రెడ్డి, రాజారెడ్డి, శివ, కుళ్లాయప్ప, నరసప్ప, రాజారెడ్డి, ఉప్పరశివ, వినయ్ పాల్గొన్నారు.



సీఎం వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని కోరుతున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్: ప్రతి నెలా క్రమం తప్పకుండా ఇంటి వద్దకు పెన్షన్ అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ గెలిపించుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు యువ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని 28వ వార్డులో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందిరికీ అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కార్యక్రమంలో నాయకులు ఓబులేసురెడ్డి, రామలక్ష్మిరెడ్డి, విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి

యాడికి: ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డులో సోమవారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఆంజనేయ స్వామి, ఓం శాంతి కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా లబ్ధి చేకూరిందన్నారు. రాబోయే ఎన్నికల్లో మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలంటే తిరిగి జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందిరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్నప్ప, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మ నందరెడ్డి, భాస్కరరెడ్డి, రామాంజి, రమణయాదవ్, రసూల్, శీన, జయుడు తదితరులు పాల్గొన్నారు.



పథకాల బుక్‌లెట్ అందిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

రూ.63 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం



చెట్నేపల్లిలో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



శ్మశానవాటికకు స్థలం కేటాయిస్తూ ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుత్తి: గుంతకల్లు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి అన్నారు. గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లిలో సోమవారం బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెట్నేపల్లి నుంచి బేతాపల్లి వరకు ఐదు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి నాబార్డు నిధులు రూ.63 లక్షలు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసినా ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మరోసారి విజయ దుందుభి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపీపీ విశాలాక్షి, మున్సిపల్ కౌన్సిలర్ గద్దల రూతమ్మ, పీఆర్ డీఈ మురళీధర్, సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, సీవీ రంగారెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, కౌన్సిలర్లు వాల్మీకి శివ, వరదరాజులు, కేవీ రమణ, వెంకటసుబ్బయ్య, అరవింద బాబు, ఖాజా ఖాన్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి, సీనియర్ నాయకులు లహరి రెడ్డి, హరి, వెంకటేశ్వర రెడ్డి, నారాయణరెడ్డి,షఫి, గంగిరెడ్డి, గంగిరాజు, చంద్ర, కొత్తపేట రాము, పులప్ప, బొలికొండ, శీనా, అంజి, కంబగిరి, హనుమంతు, ఇబ్రహీం, గోపాల్, వీరాంజనేయులు, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయింపు

గుంతకల్లు రూరల్: మండలంలోని కసాపురం గ్రామానికి చెందిన ముస్లింల శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయిస్తూ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సోమవారం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఇటీవల గ్రామానికి చెందిన ముస్లింలు శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే వైవీఆర్‌ను కోరారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి గ్రామంలోని 439 సర్వే నెంబర్‌లో 2.32 ఎకరాల భూమిని శ్మశానవాటికకు కేటాయిస్తూ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. 30 ఏళ్ల సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యేకు ముస్లింలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ తిక్కస్వామి, బెస్త మనోహర్, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

పెద్దవడుగూరు: మండల పరిధిలోని చిట్టూరు గ్రామం సమీపంలోని పెన్నానది నుంచి సోమవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్‌ఐ శ్రీనివాసులు సీజ్ చేశారు. అనంతరం ట్రాక్టర్‌ను మైన్స్ అండ్ జియాలజీ అధికారులకు అప్పగించారు. ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

గుంతకల్లుటౌన్: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల కార్యనిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. పోలింగ్ బూత్‌స్థాయిలో పార్టీ బలోపేతం, ఎన్నికల్లో గెలవడానికి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ లలిత్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ బండారు కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు వడ్డేరమేష్ పాల్గొన్నారు.

అశ్వత్థంలో సీఐ పర్యటన

తాడిపత్రిటౌన్: పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరులో ఈనెల 11వ తేదీ నుంచి అశ్వత్థ నారాయణస్వామి బ్రహోత్సవాలు జరగనున్నాయి. సోమవారం సీఐ రోషన్, ఎస్‌ఐ శరత్‌చంద్ర పోలీసులతో కలిసి ఆలయాన్ని పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆలయ ఈఓ సుబ్రహ్మణ్యం, కమిటీ చైర్మన్ శ్రీనివాసులరెడ్డికి సూచించారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి



యాడికి ఉన్నత పాఠశాల వద్ద పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ నాగార్జున రెడ్డి



వసతులపై ఆరా తీస్తున్న ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి

గుత్తి: అన్ని పోలింగ్ స్టేషన్‌లలో సౌకర్యాలు కల్పించాలని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లను (37 పోలింగ్ స్టేషన్లు) సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు బందోబస్తు కూడా పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ మొత్తం 37 పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, తహసీల్దార్ భారతి, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండలంలోని ఉన్నత పాఠశాల, రాయల చెరువు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సీఐ నాగార్జున రెడ్డి పరిశీలించారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని 55 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాగునీరు, మూత్రశాలలు, మరుగు దొడ్లు, కరెంటు, ర్యాంపు తదితర సౌకర్యాలపై ఆరా తీశారు.

పుట్లూరు: మండలంలోని కందికాపుల, చింతకుంట, కొండాపురం, సూరేపల్లి తదితర గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను సోమవారం సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్‌ఐ హేమాద్రి పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో వసతులు, ఇతర వివరాలపై ఆరా తీశారు.

రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం



మాట్లాడుతున్న ఎంవీఐ రాజగోపాల్

తాడిపత్రి అర్బన్: ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారిద్దామని తాడిపత్రి ఎంవీఐ రాజగోపాల్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ఆర్టీఓ కార్యాలయంలో వాహనాల యజమానులు, డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంట సమయాన్ని గోల్డెన్ అవర్ అంటారన్నారు. ప్రమాదాల్లో గాయపడిన వారికి సహాయం చేసే వారికి ప్రభుత్వం గౌరవప్రదంగా గరిష్టంగా రూ.5 వేల నగదుతో పాటు యోగ్యతా పత్రాలను అందజేస్తుందని పేర్కొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

తాడిపత్రి అర్బన్: రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు రమేష్‌బాబు పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై అల్ట్రాటెక్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని స్థానిక జేసీఎన్‌ఆర్ఎం డిగ్రీ కళాశాలలో సమావేశం నిర్వహించారు. రోడ్డు భద్రతపై కళాజాత ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పక గమనించాలన్నారు. కార్యక్రమంలో అల్ట్రాటెక్ ప్రతినిధి గోపాల్‌రెడ్డి, రోటరీ క్లబ్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సభ్యులు విసి.మద్దిలేటి, కుళ్లాయిస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

పామిడి: పట్టణంలోని ఆముదాల వీధి, సంత మార్కెట్ వీధిలో సోమవారం రాత్రి సీఐ ఎం.రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆముదాలవీధికి చెందిన షఫీ, సంతమార్కెట్ వీధికి చెందిన సుంకన్న ఇళ్లలో దాడి చేశారు. వారి నుంచి 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

శ్మశానవాటికలో చదును పనులు



జేసీబీతో పనులు చేయిస్తున్న నాయకులు

యల్లనూరు: మండల పరిధిలోని తిరుమలాపురంలో సోమవారం ముస్లిం, మైనార్టీల శ్మశానవాటికలో సర్పంచ్ అజ్జుగుట్టు రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో చదును పనులు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల శ్మశాన వాటికను శుభ్రం చేయించేందుకు మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులు చేయించామని సర్పంచ్ తెలిపారు. శ్మశానవాటికలో పేరుకుపోయిన చెత్తాచెదారం, రాళ్ల, ఇతర వ్యర్థాలను జేసీబీతో తొలగించడంతో ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రహంతుల్లా, దస్తగిరి, బంగారప్ప, పీరా, బాదల్ పీర్ పాల్గొన్నారు.